# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను

సంపుటి : 2 | సంచిక : 207 | గురువారం 1 ఫిబ్రవరి 2024 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri



## టార్గెట్ లోక్‌సభ ఎన్నికలు

- తెలంగాణ బీజేపీ అభ్యర్థుల జాబితా రెడీ?
- ఎన్నికల రణక్షేత్రంలో దిగడానికి అస్త్రశస్త్రాలు సిద్ధం
- తెలంగాణ బీజేపీ ఎంపీ అభ్యర్థుల జాబితా సిద్ధం చేసిన రాష్ట్ర నాయకత్వం

హైదరాబాద్

దేశంలో సార్వత్రిక ఎన్నికల హడావిడీ నెలకొంది. లోక్ సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రధాన పార్టీలు రంగ సిద్ధం చేసుకుంటున్నాయి. ఎన్నికల రణక్షేత్రంలో దిగడానికి అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నాయి. అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ప్రారంభించాయి. ఈ క్రమంలో తెలంగాణలో ఎంపీ అభ్యర్థుల ఎంపిక విషయంలో బీజేపీ ఓ అడుగు ముందుకేసినట్లు కనిపిస్తుంది. తెలంగాణ బీజేపీ ఎంపీ అభ్యర్థుల జాబితా సిద్ధం చేసిన రాష్ట్ర నాయకత్వం దీనిని.. -మిగతా3లో

# ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు



- నర్సింగ్ ఆఫీసర్లకు నియామక పత్రాలు అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి
- ఎల్బీ స్టేడియంలో కొత్తగా ఎంపికైన 7,094 మంది స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు అందజేత
- టీఎస్‌పీఎస్సీ ద్వారా త్వరలో ఉద్యోగాల భర్తీ చేపడతాం
- స్టాఫ్ నర్సుల నియామకం చాలా రోజులుగా పెండింగ్‌లో ఉందన్న సీఎం
- టీఎస్‌పీఎస్సీ ద్వారా త్వరలో ఉద్యోగాల భర్తీ చేపడతామన్న ముఖ్యమంత్రి
- 15వేల పోలీసు ఉద్యోగాలను కూడా భర్తీ చేయనున్నట్లు వెల్లడి

హైదరాబాద్

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలను తప్పకుండా భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. రాష్ట్రవ్యాప్తంగా 6,956 మంది నర్సింగ్ ఆఫీసర్లకు (స్టాఫ్‌నర్స్) స్టేడియం వేదికగా బుధవారం నియామక పత్రాలను సీఎం రేవంత్ రెడ్డి అందజేశారు. కాగా, 7,094 స్టాఫ్ నర్స్ పోస్టుల భర్తీకి 2022 డిసెంబర్‌లో నోటిఫికేషన్ విడుదలైంది. తాజాగా తుది ఎంపిక జాబితాను ప్రకటించారు. మొత్తం 9 విభాగాల్లో 6,956 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. కాగా, 7,094 స్టాఫ్ నర్స్ పోస్టుల భర్తీకి 2022 డిసెంబర్‌లో గత ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. తాజాగా తుది ఎంపిక జాబితాను ప్రకటించారు. మొత్తం 9 విభాగాల్లో 6,956 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. అయితే ఆర్థోపెడికల్ చాలెంజ్డ్ క్యాటగిరీలోఅభ్యర్థులు లేకపోవడంతో 138 పోస్టులు భర్తీ కాలేదని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టీఎస్‌పీఎస్సీ ద్వారా త్వరలో ఉద్యోగాల భర్తీ చేపడతామన్నారు. 15వేల పోలీసు -మిగతా3లో

# కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వానికి నివేదిక

- ప్రాజెక్టు పనితీరుకు సంబంధించిన ఆడిట్ రిపోర్టును ప్రభుత్వానికి ఇచ్చిన అకౌంటెంట్ జనరల్
- ప్రణాళికల నుంచి ఆర్థిక వనరుల సమీకరణ వరకు ఆడిట్ నిర్వహించిన కాగ్
- బడ్జెట్ సమావేశాల్లో ఉభయ సభల్లో నివేదికను ప్రవేశపెట్టేందుకు వీలుగా నివేదిక



హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాగ్ తెలంగాణ ప్రభుత్వానికి నివేదికను అందించింది. ఈ ప్రాజెక్టు పనితీరుకు సంబంధించిన ఆడిట్ రిపోర్టును ప్రభుత్వానికి సమర్పించినట్లు అకౌంటెంట్ జనరల్ వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి ప్రణాళిక, పనులు, అంచనా వ్యయం, అనుమతులు, ఆర్థిక వనరుల సమీకరణపై కాగ్ ఆడిట్ నిర్వహించింది. రానున్న బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ ఉభయ సభల్లో ఈ నివేదికను ప్రవేశపెట్టేందుకు వీలుగా నివేదికను ఇచ్చినట్లు అకౌంటెంట్ జనరల్ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి అన్ని అంశాలపై కాగ్ ఆడిట్ నిర్వహించింది. పునరావాసం, డిజైన్ మొదలు టెండరింగ్ విధానం, వృథా ఖర్చు, చెల్లింపులు, అంచనాలు... ఇలా అన్నింటిపై ఆడిట్ చేసింది. అలాగే ఈ ప్రాజెక్టుపై లేవనెత్తిన అభ్యంతరాలు, గత ప్రభుత్వం ఇచ్చిన వివరణలతో కూడిన పూర్తి వివరాలను నివేదికలో పొందుపరిచింది.




## ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఎకానమీగా భారత్?

- 2024-25లో 7 శాతంకు చేరుతుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ అంచనా
- మధ్యంతర కేంద్ర బడ్జెట్‌కు ముందు ప్రకటించిన నివేదికలో ఇందుకు సంబంధించి కీలక అంశాలు
- 2030 నాటికి ఇండియా 7 శాతం వృద్ధిని అధిగమించగలదు
- ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుంది

## బెంగాల్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా ఇవ్వం



- టీఎంసీ అధినేత్రి, బెంగాల్ సీఎం మమతా బెనరీ
- గతంలో సీపీఎం తనపై పలుమార్లు భౌతిక దాడులు చేసింది
- తనను నిర్ధాక్షిణ్యంగా కొట్టారు
- శ్రేయోభిలాషుల ఆశీస్సులతోనే తాను బతికి బయటపడ్డా..
- సీపీఎంతో జట్టు కట్టినవారిని తాను మరువను

## నన్ను అవమానించారు



- ఈడీ అధికారులపై పోలీసులకు ఝార?ండ్ ముఖ్యమంత్రి సోరెన్ ఫిర్యాదు
- ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ యాక్ట్ కింద కేసు పెట్టాలని విజ్ఞప్తి
- నోటీసులు ఇవ్వకుండానే అధికారులు సోదాలు నిర్వహించారని ఆరోపణ
- తనను అవమాన పరిచేందుకు మీడియాకు అధికారులు లీకులిచ్చారని ఫిర్యాదు

# సకాలంలో ఎన్నికలు నిర్వహించాలి

- హైకోర్టును ఆశ్రయించిన తెలంగాణ సర్పంచులు
- తమ పదవీ కాలం పొడిగించాలని కోరిన సర్పంచ్‌లు
- మరో ఆరు నెలల తర్వాతనే ఎన్నికలు
- అప్పటి వరకు ప్రత్యేక అధికారులే పాలన
- వంద రోజుల్లో చేపట్టాల్సిన ఆరు గ్యారెంటీలపై కాంగ్రెస్ ప్రభుత్వం మొదట దృష్టి
- ముగిసిన పదవీ కాలం...
- ప్రత్యేక అధికారులను నియమించకుండా ఆదేశాలు జారీ చేయాలని కోరిన సర్పంచ్‌లు
- తదుపరి విచారణను నాలుగు వారాలు వాయిదా వేసిన కోర్టు

హైదరాబాద్

జనవరి 31తో తమ పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో సకాలంలో ఎన్నికలు నిర్వహించాలని, లేదంటే తమ పదవీ కాలం పొడిగించేలా సూచించాలని తెలంగాణ సర్పంచ్‌లు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ రోజుతో సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసింది. ఈ నేపథ్యంలో వారు హైకోర్టును ఆశ్రయించారు. గ్రామ పంచాయతీల్లో పాలక వర్గం పాలన నేటితో ముగయనున్నది. రాష్ట్రంలోని సర్పంచులు హైకోర్టును ఆశ్రయించారు. వారి పదవీ కాలం ముగియనుండటంతో ప్రత్యేక అధికారులను నియమించకుండా సకాలంలో ఎన్నికలు నిర్వహించేలా ఆదేశించాలని పిటిషన్ వేశారు. -మిగతా3లో



# ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఎకానమీగా భారత్..?




భారతదేశం వాస్తవ జీడీపీ వృద్ధి 2024-25లో 7 శాతంకు చేరుతుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ అంచనా వేస్తుంది. మధ్యంతర కేంద్ర బడ్జెట్‌కు ముందు ప్రకటించిన నివేదికలో ఇందుకు సంబంధించి కీలక అంశాలను పేర్కొంది. 2030 నాటికి ఇండియా 7 శాతం వృద్ధిని అధిగమించగలదని, ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని పేర్కొంది. రానున్న మూడేళ్లలో భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతున్నట్లు పేర్కొంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా ప్రపంచం కేవలం 2 శాతం వృద్ధి సాధించబోతుందని, కానీ భారత్ రానున్న రోజుల్లో 7 శాతం వృద్ధి సాధించబోతున్నట్లు ప్రధాన ఆర్థిక సలహాదారు వి.అనంత నాగేశ్వరన్ తెలిపారు. దీన్ని ఎకనామక్‌సర్వేగా భావించకూడదని నాగేశ్వరన్ స్పష్టం చేశారు. ఆర్థికనివేదిక ప్రకారం భారతదేశ వృద్ధిని రెండు దశలుగా విభజించారు. 1950 నుంచి 2014 వరకు ఒకదశ. 2014-2024 వరకు రెండో దశగా పరిగణించారు. 2012-13, 2013-14 మధ్య కాలంలో ఆర్థిక వ్యవస్థ బలహీనపడినట్లు నివేదిక చెప్పింది. దాంతో జీడీపీ 5 శాతం కంటే తక్కువ వృద్ధి నమోదు చేసినట్లు తెలిసింది. ఆహార ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉండడం, ప్రాజెక్టులపై నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులు.. వంటి అంశాలు గతంలో వృద్ధి క్షీణించేందుకు కారణాలుగా మారినట్లు నివేదికలో వెల్లడించారు.మినీ ఎకనామిక్ సర్వేగా పరిగణించిన ఈ నివేదిక అన్ని సానుకూల పరిణామాలు, సవాళ్లను పరిగణనలోకి తీసుకున్నట్లు తెలిసింది. మరోవైపు ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్ ప్రకారం భారత్ వచ్చే మూడేళ్లలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా మారుతుందని తెలిసింది. 2030 నాటికి జపాన్, జర్మనీలను అధిగమించి భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అంచనా వేసింది

# నన్ను అవమానించారు..



మనీలాండరింగ్ కేసులో ఈడీ విచారణ ఎదుర్కొంటున్న ఝార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ పోలీసులను ఆశ్రయించారు. తనను విచారించిన ఈడీ అధికారులపై ఎస్టీ ఎస్టీ అట్రాసిటీస్ యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని కోరారు. జనవరి 29న న్యూఢిల్లీలో ఈడీ అధికారులు తన నివాసంలో సోదాలు నిర్వహించిన వైనాన్ని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, తను లేని సమయంలో సోదాలు చేపట్టారని ఫిర్యాదు చేశారు. తన ఇంటి పరిసరాల్లో బ్లూ బీఎమ్‌డబ్లూ కారు, పెద్ద ఎత్తున అక్రమ నగదు లభించాయంటూ అధికారులు మీడియాకు లీకులు ఇచ్చారని పేర్కొన్నారు. ఆ కారు తనది కాదని, తన వద్ద ఎలాంటి నగదు లేదని చెప్పారు. ప్రజల ముందు తనను అవమానించేందుకు ఈడీ ఈ చర్యలు తీసుకుందని ఆరోపించారు. ఈడీ అధికారుల కారణంగా తను, తన కుటుంబం మానసిక వేదన అనుభవించిందన్న ఆయన సదరు అధికారులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. కాగా, బుధవారం కూడా ఈడీ అధికారులు హేమంత్ సోరెన్‌ను రాంచీలోని ఆయన నివాసంలో విచారించారు. ఈడీ అధికారులు ఆయనను విచారించడం ఇది రెండోసారి. ఈ కేసుకు సంబంధించి జనవరి 20న కూడా అధికారులు ఆయనను ప్రశ్నించారు.

**ఏమిటీ మనీలాండరింగ్ కేసు**

ఝార?ండ్‌లో చట్టవ్యతిరేకంగా బారీ ఎత్తున భూమి చేతులు మారిందన్న ఆరోపణలపై విచారణ చేపడుతున్న ఈడీ అధికారులు ఈ కేసుకు సంబంధించి మనీలాండరింగ్ కోణంలో ఝార?ండ్ ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్నారు. కాగా, సోమవారం న్యూఢిల్లీలో హేమంత్ సోరెన్ నివాసంలో జరిపిన సోదాల్లో రూ.36 లక్షల విలువైన ఎస్‌యూవీ, ఆయన పాత్ర ఉందని సూచించే కొన్ని డాక్యుమెంట్లు లభ్యమైనట్టు అధికారులు తెలిపారు. అయితే, రాజకీయ లక్ష్యాలతోనే ఈ విచారణ జరుగుతోందని హేమంత్ సోరెన్ మండిపడ్డారు. ఝార?ండ్‌లో పాలనకు అడ్డుపడాలన్న లక్ష్యంతో ఇదంతా జరుగుతోందని ఆరోపించారు.

# 2004 - 2024
# కాంగ్రెస్ దింపుడు కళ్లెం ఆశలు




2004కు 2024కు లింకుందా? నాడు ఎన్డీయే వర్సెస్ యూపీఏ. నేడు ఎన్డీయే వర్సెస్ 'ఇండియా'. నాటి ప్రత్యర్థులు వాజ్‌పేయి-సోనియా. నేటికీ సోనియా, ఆమె ప్రత్యర్థిగా నరేంద్ర మోదీ. ఇప్పుడు కాంగ్రెస్ దింపుడు కళ్లెం ఆశలు ఎందుకు పెట్టుకుంది?

మాయావతి పుట్టిన రోజైన జనవరి 15న సోనియా గాంధీ ఆమె ఇంటికి వెళ్లి మరీ జన్మదిన శుభాకాంక్షలు చెప్పడాన్ని ఒకసారి ఊహించండి. ఈ ఊహ 20 ఏళ్ల నాడు ఒక నమ్మలేని నిజం.. సోనియా ముభావి. ఎవరితోనూ కలవరు. కానీ ఆ రోజు మాయావతి ఇంటికి వెళ్లిన సోనియా గాంధీ ఆమెతో రెండు గంటల సేపు మాట్లాడారు. తర్వాత బయటికి వస్తూ.. "రానున్న ఎన్నికల్లో తమ పార్టీ బహుజన పార్టీతో పొత్తు కుదుర్చుకోబోతున్నది" అని ప్రకటించారు. అయితే ఆ మర్నాడే మాయావతి అలాంటి పొత్తేమీ ఉండబోదని స్పష్టం చేశారు! అందుకు ప్రతిస్పందనగా.. "మాతో పొత్తు పెట్టుకోనివ్వకుండా కేంద్ర ప్రభుత్వం కొన్ని పార్టీల మీద ఒత్తిడి తెస్తోంది" అని సోనియా ఆరోపించారు. నాడు కేంద్రంలో ఉన్న ప్రభుత్వం ఇప్పుడున్నట్లే ఎన్డీయే. నాడు ప్రధానిగా ఉన్నది అటల్ బిహారి వాజ్‌పేయి.

బహుజన పార్టీతో పొత్తుకోసం ప్రయత్నించినట్లే సోనియా గాంధీ సమాజ్‌వాది పార్టీ పొత్తు కోసం చేయిచాచారు. సోనియా ఏర్పాటు చేసిన ప్రతిపక్ష నాయకుల సమావేశానికి అమర్‌సింగ్ హాజరు అయ్యారు కానీ, ములాయం సింగ్ యాదవ్ మాత్రం పొత్తు వద్దు, 1999లో మాదిరిగా ఒంటరి పోరాటమే మేలని అన్నారు. ఎన్సీపీ అధ్యక్షుడు శరద్ పవార్ కూడా పొత్తుకు ఆసక్తి చూపించలేదు. కానీ ఆయనపై కార్యకర్తల ఒత్తిడి కారణంగా కాంగ్రెస్‌తో చేయిచేయి కలిపేందుకు బలవంతపు నవ్వులనే ఆనాడు ఆయన రువ్వారు. రాష్ట్రీయ జనతాదళ్ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ ఒక్కరు మాత్రం కాంగ్రెస్‌తో కలిసేందుకు సుముఖంగా ఉన్నారు. అయితే సీట్ల సర్దుబాటు దగ్గరే ఆయన గీచిగీచి బేరం ఆడారు. లాలూ 6 స్థానాలు మాత్రమే ఇస్తాం అంటే కాంగ్రెస్ కనీసం 10 అయినా కావాలని కోరింది.

ఇక డీఎంకేతో పొత్తు. అప్పటికి (2004 నాటికి) 24 ఏళ్లుగా కాంగ్రెస్‌కు దూరంగా ఉన్న డీఎంకే కాంగ్రెస్‌తో కలిసి లోక్‌సభ ఎన్నికల బరిలో నిలిచేందుకు ముందుకొచ్చింది. అయితే లాలూ మాదిరిగానే కరుణానిధి కూడా 5 లేదా 6 సీట్లు ఇవ్వగలం అన్నారు. ఆయన తరపున టి.బాలు సోనియాతో చర్చలు జరిపారు. అవి విఫలం అయ్యాయి. అలాగే.. ప్రత్యేక తెలంగాణకు మద్దతు ఇస్తేనే మీతో పొత్తుకు వస్తాం అని కేసీఆర్ తెగేసి చెప్పటంతో కాంగ్రెస్ పార్టీ వెనక్కు తగ్గింది. జేఎంఎం కూడా కాంగ్రెస్ పార్టీ ఆరు సీట్లు కోరడంతో పొత్తుకు ముందుకు రాలేదు.


ఏమైతేనేం ఆ ఎన్నికల్లో బీజేపీ ఎన్డీయే కూటమిపై కాంగ్రెస్ యూపీఏ కూటమి ఘన విజయం సాధించింది. ఎన్డీయేకు 181 సీట్లు రాగా, యూపీఏకు 218 సీట్లు లభించాయి. ఎన్నికల పొత్తుకు ముందుకు రాని పార్టీలు ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చాయి! బహుజన్ సమాజ్ పార్టీ, సమాజ్‌వాది పార్టీ, కేరళ కాంగ్రెస్, లెఫ్ట ఫ్రంట్‌లకు వచ్చిన సీట్లు కూడా కలుపుకుని 543 సభ్యుల లోక్‌సభలో సౌకర్యవంతమైన 335 సభ్యుల బలంతో కాంగ్రెస్ పార్టీ స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగింది.

విశేషం ఏమిటంటే.. 2004లో ఎవరి మధ్యనైతే పోటీ ఉందో వారి మధ్యనే ఈ 2024లోనూ పోటీ ఉండబోవటం. నాడు, నేడు అధికారంలో ఉన్నది ఎన్డీయే ప్రభుత్వమే. నాడు నేడు ప్రతిపక్షంగా ఉన్నది యూపీఏ కూటమే. అయితే యూపీఏ కాస్తా 'ఇండియా' కూటమి అయింది. నాడు స్వయంగా సోనియాజీ వెళ్లి పొత్తు కోసం ప్రయత్నించినా పొత్తుకు ముందుకు వచ్చిన పార్టీలు తక్కువ. నేడూ ఇంచుమించుగా అదే పరిస్థితి. పొత్తుకు వచ్చిన పార్టీలు ఎక్కువే అయినా ఎన్నికల వరకు అవి కాంగ్రెస్‌తో నిలబడి ఉంటాయా అన్నది సందేహం. ఆ సందేహం కలిగించిన మొదటి వ్యక్తి నితీష్ కుమార్. మూడు రోజుల క్రితమే ఆయన 'ఇండియా' కూటమిని వీడిపోయి ఎన్డీయేలో కలిశారు. మమతా బెనర్జీ కూడా తాము విడిగానే పోటీ చేస్తామని అంటున్నారు. 'ఆప్' కూడా ఆమె బాటలోనే ఉన్నట్లుగా కనిపిస్తోంది.

నితీశ్ కమార్ బయటికి వెళ్లకముందు వరకు 'ఇండియా' కూటమిలో కాంగ్రెస్, 'ఇండిపెండెంట్' పార్టీతో కలిపి మొత్తం 28 పార్టీలు ఉండేవి. అవి: 1. కాంగ్రెస్, 2. డీఎంకే, 3. శివసేన (యు.బి.టి.), 4. సి.పి.ఐ (ఎం), 5. ఎన్.సి.పి., 6. ముస్లిం లీగ్, 7. నేషనల్ కాన్ఫరెన్స్, 8. సి.పి.ఐ., 9. ఆప్, 10. జె.ఎం.ఎం., 11. కేరళ కాంగ్రెస్, 12. కేరళ కాంగ్రెస్ (ఎం), 13. వీసీకె (విదుతలై చిరుతైగళ్ కచ్చి), 14. ఆర్.ఎస్.పి., 15. ఆర్.జె.డి., 16. ఆర్.ఎల్.డి., 17. డి.ఎం.కె., 18. సీపీఐ (ఎంఎల్) ఎల్., 19. అప్నా దళ్, 20. పీసెంట్స్ అండ్ 21. వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా, 22. ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్, 23. పి.డి.పి., 24. ఎం.ఎం.కె., 25. కె.ఎం.డి.కె., 26. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ, 27. ఇండిపెండెంట్, 28. జేడీయు.

నాటి ఎన్నికల్లో వాజ్‌పేయి-సోనియా గాంధీ ప్రధాన ప్రత్యర్థులు. నేటి ఎన్నికల్లో నరేంద్ర మోదీ-సోనియా గాంధీ ప్రధాన ప్రత్యర్థులు. ఈ సారి కాంగ్రెస్ పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. అయినా పార్టీలో దింపుడు కళ్లెం ఆశలు మాత్రం అలాగే ఉన్నాయి.

## పుతిన్ సంపాదన మరీ ఇంత తక్కువా?



వ్లాదిమిర్ పుతిన్ ఆరేళ్లుగా రష్యా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఈ ఏడాది మార్చిలో రష్యాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు సంబంధిం చిన ఆదాయ వివరాలు వెల్లడి కావడం.. ఆ వివరాలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి ఆయన తన ఎన్నికల అఫిడవిట్ పత్రాల్లో ఆదాయం, ఆస్తుల వివరాలు పొందుపరిచారు. తాజాగా ఆయన అఫిడవిట్ వివరాలు ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో పబ్లిష్ చేసింది. గత ఆరేళ్ల నుంచి ఆయన ఆస్తుల విలువ 67.6 మిలియన్ రెబెల్స్ (7,53,000 ఆమెరికన్ డాలర్లు)గా పుతిన్ అఫిడవిట్‌లో పేర్కొన్నారు. 2018 నుంచి 2024 వరకు పుతిన్ సంపాధించిన ఆస్తుల విలువ కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్ పత్రాల వెలుగులోకి వచ్చింది. బ్యాంక్ డిపాజిట్లు, మిలిటరీ పెన్షన్, పలు స్థలాల అమ్మకం ద్వారా లభించిన మొత్తంగా తెలుస్తోంది. ఇక అగ్రరాజ్యమైన అమెరికా అధ్యక్షుడి వార్షిక జీతమే 4,00,000 అమెరికన్ డాలర్లు. ఈ లెక్క ప్రకారం రష్యా అధ్యక్షుడి వార్షిక ఆదాయం అమెరికా అధ్యక్షుడి కంటే చాలా తక్కువగా ఉండటం గమనార్హం. రష్యా కేంద్ర ఎన్నికల సంఘం తెలిపిన వివరాల ప్రకారం.. పుతిన్ పది వేర్వేరు బ్యాంక్ ఖాతాల్లో 54.5 మిలియన్ రెబెల్స్( 606,000 అమెరికన్ డాలర్లు) నగదు కలిగి ఉ?న్నారు. ఆయన ఐదు సొంత వాహనాలు కూడా ఉన్నాయి. అందులో రెండు పాతకాలం సోవియట్ యూనియన్ కార్లు %+ూ్గ వీ-21ం% ఉన్నాయి. 2009లో రష్యా తయారైన 4%ఇ%4 కారు, 1987 నాటి క్యాంపింగ్ ట్రైలర్ ఉన్నాయి. పుతిన్ మాస్కోలో ఒక అపార్టుమెంట్, సెయింట్ పిరట్స్‌బర్గ్‌లో ఒక అపార్టుమెంట్, గ్యారేజ్ కలిగి ఉన్నారు. అయితే పుతిన్ ఫిన్‌లాండ్ సరిహద్దుల్లో రహస్య నివాసం ఉందని స్థానిక మాస్కో టైమ్స్ కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. ఈ కథనం ప్రచురించిన ఒక్క రోజు తర్వాత పుతిన్ ఆదాయ, ఆస్తుల విషయాలు కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా వెల్లడికావటంపై చర్చ జరుగుతోంది. కరేలియాలోని లేక్ లడోగా నేషనల్? పార్క్‌లో పుతిన్ అత్యధునిమైన రహస్య నివాసాన్ని కలిగి ఉన్నట్లు పేర్కొంది. వివాలవంతమైన సౌకర్యాలు ఉన్నట్లు తెలిపింది. ఇక.. రష్యా అధ్యక్ష ఎన్నికలు మార్చి 15 నుండి 17 వరకు మూడు రోజుల్లో జరుగనున్నాయి. 2020లో వివాదాస్పద రాజ్యాంగ సంస్కరణను అనుసరించి పుతిన్(71) కనీసం 2036 వరకు అధికారంలో కొనసాగవచ్చు.

## బెంగాల్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా ఇవ్వం



పశ్చిమ బెంగాల్‌లో విపక్ష ఇండియా కూటమి ఇబ్బందులు ఇప్పట్లో సమసిపోయేలా లేవు. తమ పార్టీతో పొత్తు పెట్టుకోవాలంటే సీపీఎంతో కాంగ్రెస్ తెగదెంపులు చేసుకోవాలని టీఎంసీ అధినేత్రి, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ హస్తం పార్టీకి షరతు విధించారు. సీట్ల సర్దుబాటు చర్చల సందర్భంగా తాను కాంగ్రెస్‌కు రెండు సీట్లు ఇవ్వచూపితే తిరస్కరించారని, ఇక ఇప్పుడు తాను ఒక్క సీటు కూడా ఇచ్చేది లేదని దీదీ స్పష్టం చేశారు. గతంలో సీపీఎం తనపై పలుమార్లు భౌతిక దాడులు చేసిందని, తనను నిర్ధాక్షిణ్యంగా కొట్టారని, శ్రేయోభిలాషుల ఆశీస్సులతోనే తాను బతికి బయటపడ్డానని దీదీ గుర్తుచేశారు. లెఫ్ట్‌ను తాను ఎన్నడూ మన్నించనని, సీపీఎంను అసలు విడిచిపెట్టేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు సీపీఎంతో జట్టు కట్టినవారిని తాను మరువనని అన్నారు. మమతా బెనర్జీ బుధవారం మాల్ధాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. తాను కాంగ్రెస్‌కు రెండు లోక్‌సభ స్థానాలు ఇచ్చి వారిని గెలిపించుకుంటానంటే వారు ఎక్కువ స్థానాలను కోరుకున్నారని, మీరు లెఫ్ట్‌తో జట్టుకడితే తాను వారికి ఒక్క సీటు కూడా ఇవ్వనని చెప్పానని దీదీ తేల్చిచెప్పారు. ఇక బెంగాల్‌లో సీపీఎంతో పొత్తు ఉండబోదని సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి గతంలో వెల్లడించారు. బీజేపీ, టీఎంసీతో పోరాడేందుకు లెఫ్ట్, కాంగ్రెస్‌తో పాటు లౌకిక పార్టీలు కలిసివస్తాయని ఆయన పలుమార్లు పేర్కొన్నారు.

## భారత పశువుల కాపరుల
## దెబ్బకు తోక ముడిచిన చైనా సైన్యం..!



వాస్తవాధీన రేఖ వద్ద లధఖ్‌కు చెందిన గొర్రెల కాపరులను చైనా సైనికులు అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చైనా సైనికులు గొర్రెల కాపరులను వాస్తవ నియంత్రణ రేఖ వద్ద గొర్రెలను మేపకుండా ఆపేందుకు యత్నించడం కనిపించింది. చైనా సైన్యానికి లధక్ వాసులు సైతం నిర్భంగా ప్రతిస్పందిస్తున్నారు. చైనా సైనికులతో వాగ్వాదానికి దిగుతూ తాము భారత భూభాగంలో ఉన్నామంటూ చెబుతున్న వీడియో సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నది. ఈ వీడియోలో ఉన్నది తూర్పు లడఖ్‌కు చెందిన వారిగా సమాచారం. ప్రస్తుతం ఆ ప్రాంతంలో భారత భద్రతను పెంచింది. గత మూడు సంవత్సరాల్లో తూర్పు లడఖ్‌లో స్థానిక పశువుల కాపరులు మూడేళ్లుగా తమ పశువులను మేపడం మానేశారు. తాజాగా ఈ ప్రాంతంలో మేపుతుండగా.. చైనా సైనికులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. అయితే, తమ ప్రాంతంలోనే ఉన్నామని స్థానికులు గట్టిగా చెప్పడం చైనా దళాలు తొలిసారిగా వెనక్కి వెళ్లిపోవడం ఇదే తొలిసారి. చుషుల్ కౌన్సిలర్ కొంచోక్ స్టాంజిన్ పశువుల కాపరులను అభినందించారు. వారికి మద్దతు తెలుపుతున్న సైన్యాన్ని ప్రశ్నించారు. బలమైన పౌర, సైనిక సంబంధాలను కొనసాగిన్నందుకు, సరిహద్దు ప్రాంతంలో జనాభా ప్రయోజనాలను పరిరక్షిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. వీడియో ప్రకారం.. మూడు చైనీస్ వాహనాల్లో సైనికులు గొర్రెలు మేపుతున్న పశువుల కాపరులను చూసి సైరన్ మోగిస్తూ వెళ్లిపోవాలని చెప్పగా.. పశువుల కాపరులు పీఎల్‌ఏ సైనికులతో వాదనకు దిగారు. తాము భారత భూభాగంలోనే ఉన్నామని స్పష్టం చేశారు. అయితే, ఇరువర్గాల మధ్య వాదనలు తీవ్రమవుతున్న నేపథ్యంలో పలువురు రాళ్లు తీయడం కనిపించగా.. సైనికుల చేతిలో మాత్రం ఆయుధాలు కనిపించలేదు. భారత బలగాల మద్దతుతో గొర్రెల కాపరులు చైనా సైనికులను ధైర్యంగా ఎదుర్కొగలిగారని చుషుల్ కౌన్సిలర్ చెప్పారు. ఇదిలా ఉండగా.. ఇటీవల ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే ఎల్‌ఏసీపై పరిస్థితి నిలకడగా ఉందన్నారు. చర్చలు సైనిక స్థాయిలో, దౌత్య స్థాయిలో కొనసాగుతున్నాయని తెలిపారు.

## ఇమ్రాన్ ఖాన్‌కు మరో షాక్..
## అవినీతి కేసులో 14 ఏళ్ల జైలు శిక్ష

పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. మరో వారం రోజుల్లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి మళ్లీ అధికార పగ్గాలు చేపట్టాలనితీవ్రంగా ప్రయతిస్తున్న ఇమ్రాన్‌కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే అధికార రహస్య పత్రాల లీకేజీ కేసులో ఆయనతో పాటు మాజీ విదేశాంగ మంత్రి మహ్మూద్ ఖురేషీకి పదేళ్ల జైలు శిక్ష విధిస్తూ ప్రత్యేక కోర్టు జడ్జి అబ్దుల్ హస్నత్ మంగళవారం తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. తాజాగా ఇమ్రాన్‌కు మరోషాక్ తగిలింది. తోషాఖానా కేసులో ఇస్లామాబాద్ కోర్టు ఆయనకు బుధవారం 14 ఏళ్ల జైలు శిక్ష విధించింది. ఈ కేసులో ఆయన భార్య బుస్రా బీబీకి కూడా 14 ఏళ్ల శిక్షను విధించింది. అంతేగాక ఇద్దరూ పదేళ్ల పాటు ఎన్నికల్లో పాల్గొనకుండా అనర్హత వేటు కూడా వేసింది. సుమారు రూ.1.5 బిలియన్ల జరిమానా కట్టాలని కోర్టు ఆదేశించింది. ఇమ్రాన్ ఖైదీగా ఉన్న రావల్పిండిలోని అడియాలా జైలులో ఈ కేసు విచారణ జరిగింది. కాగా గత ఆగస్టు నుంచి ఇమ్రాన్ జైలులోనే ఉన్నారు.

# ఎంపీ ఎన్నికలపై గురి



**హైదరాబాద్ :** లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ మరో పక్షం రోజుల్లో వచ్చే అవకాశం ఉంది. మే నెలలో ప్రస్తుత సభ పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ చివరి నాటికి ఎన్నికలు పూర్తి చేసేలా ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. మార్చి, ఏప్రిల్ నెలల్లో పోలింగ్ నిర్వహించి, ఏప్రిల్ నెలాఖరుకు ఫలితాలు ప్రకటించేలా ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో మూడు ప్రధాన పార్టీలు లోక్‌సభ ఎన్నికలకు సమాయత్తం అవుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో విజయంతో ఉత్సాహంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల తరహాలో లోక్‌సభ ఎన్నికల్లోనూ ఎక్కువ స్థానాలు కైవసం చేసుకోవాలని చూస్తోంది. ఈమేరకు ఇప్పటికే మంత్రులను లోక్‌సభ నియోజకవర్గాల బాధ్యతలు అప్పగించారు. ఫిబ్రవరి 2 నుంచి లోక్‌సభ ఎన్నికల శంఖారావం పూరించబోతున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇంద్రవెల్లిలో సభ నిర్వహించారు. దీంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని భావిస్తున్న రేవంత్, లోక్‌సభ ఎన్నికలకు కూడా ఇంద్రవెల్లి నుంచే ప్రచారం ప్రారంభించబోతున్నారు. మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కూడా లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమవుతోంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ కన్నా ముందే అభ్యర్థులను ప్రకటించేలా కసరత్తు చేస్తున్నారు. మరోవైపు తెలంగాణ నుంచే లోక్‌సభ ఎన్నికల ప్రచారం ప్రారంభించాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా నిర్ణయించారు. జనవరి 28న ఉమ్మడి మహబూబ్‌నగర్, హైదరాబాద్, కరీంనగర్‌లో పర్యటించాల్సి ఉంది. కానీ, బిహార్ పరిణామాల నేపథ్యంలో వాయిదా పడింది. ఫిబ్రవరి మొదటి వారంలో షా తెలంగాణకు వస్తారని తెలుస్తోంది. ఇక అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన బీఆర్ఎస్ ఇప్పుడు ఉనికి కోసం పాకులాడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుత లోక్‌సభలో బీఆర్ఎస్‌కు 9 మంది సభ్యులు ఉన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో వాటిని అయినా నిలబెట్టుకోవాలి. లేదంటే ఆ పార్టీ ఉనికే ప్రశ్నార్థకం అవుతుంది. ఇద్దరు ముగ్గురు గెలిస్తే కేంద్రంలో అధికారంలోకి వచ్చే పార్టీలో చేరుతారు. ఈ నేపథ్యంలో ఎక్కువ సీట్లు గెలిచేందుకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణలో మొత్తం 19 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. ఇందులో హైదరాబాద్ సీటు రెండు దశాబ్దాలుగా ఎంఐఎం ఖాతాలోనే పడుతోంది. 18 స్థానాల్లో మాత్రమే ఎంపీలు మారుతున్నారు. ఇక 2024 లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రీపోల్ సర్వేలు జరుగుతున్నాయి. జాతీయ సంస్థలు సర్వేలు నిర్వహిస్తున్నాయి. ఇందులో చాలా వరకు తెలంగాణలో ఈసారి బీజేపీ మెజారిటీ సీట్లు గెలుస్తుందని ఫలితాలు వస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత లోక్‌సభలో బీజేపీకి నలుగురు ఎంపీలు ఉన్నారు. 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కేవలం ఒక ఎమ్మెల్యే స్థానం మాత్రమే గెలుచుకుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం నాలుగు ఎంపీ సీట్లు గెలిచింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఓట్లు, సీట్లు పెరిగాయి. ఈసారి 8 మంది ఎమ్మెల్యేలు గెలిచారు. ఓట్లశాతం 16 శాతానికి పెరిగింది. 2014 లోక్‌సభ ఎన్నికల్లో ఈ ఓట్ల శాతం 25 నుంచి 30 శాతానికి పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో బీజేపీ 8 నుంచి 10 స్థానాల్లో గెలిచే అవకాశం ఉందని సమాచారం. మరో 2 స్థానాల్లో గట్టి పోటీ ఉంటుందని తెలుస్తోంది. ఇక అధికార కాంగ్రెస్ 4 నుంచి 5 స్థానాల్లో గెలుస్తుందని అంచనా వేస్తున్నారు. బీఆర్ఎస్ 2 నుంచి 4 స్థానాల్లో మాత్రమే గెలిచే అవకాశం ఉన్నట్లు సమాచారం. సర్వే ఫలితాలు నిజమైతే.. దక్షిణాదిపై పట్టుకోసం బీజేపీ చేసిన ప్రయత్నాలు తెలంగాణలో ఫలించినట్లే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## సకాలంలో ఎన్నికలు నిర్వహించాలి




-మొదటి పేజీ తరువాయి

ఎన్నికలు నిర్వహించడం కుదరకపోతే తమ పదవీ కాలాన్ని పొడిగించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని సర్పంచులు కోరారు. అలాగే ప్రత్యేక అధికారుల నియామకంపై స్టే ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కాగా, స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. అయితే తమకు మరో ఆరు నెలలు అవకాశం ఇచ్చి, పర్సన్ ఇన్‌చార్జిలను నియమించాలని సర్పంచులు ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ పట్టించుకోలేదు.

### మరో ఆరు నెలల తర్వాతనే ఎన్నికలు

ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన మొదలవనుండగా మరో ఆరు నెలల తర్వాతనే రాష్ట్రంలో ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నది. అప్పటి వరకు ప్రత్యేక అధికారులే పాలన చేయనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో చేపట్టాల్సిన ఆరు గ్యారెంటీలపై మొదట దృష్టి పెట్టింది. ఆ గ్యారెంటీలు అమలు చేసే లోపే పార్లమెంట్ ఎన్నికలు రానున్నాయి. పార్లమెంట్ ఎన్నికలు అయ్యాక కొత్త ప్రభుత్వం స్థానిక రిజర్వేషన్లు మార్చాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత పాత రిజర్వేషన్లే అయితే జూన్ లేదా జూలైలో ఈ పల్లె పోరు జరగనున్నది. ఒక వేళ రిజర్వేషన్లు మార్చాలి అంటే మరోసారి చట్టం చేయాల్సి ఉండే అవకాశం ఉన్నందున మరికొంత ఆలస్యం కానుంది. ఇదిలా ఉండగా ఇదే సంవత్సరంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు కూడా జరగనున్నాయి.

## తెలంగాణ ట్రాఫిక్ చలాన్ల రాయితీ గడువు మళ్లీ పెంపు



**హైదరాబాద్ :** తెలంగాణలో ట్రాఫిక్ ఛలాన్ల రాయితీ గడువును మరోసారి పెంచారు. వచ్చే నెల(ఫిబ్రవరి) 15వ తేదీ వరకు పొడిగిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. తొలుత పొడిగింపు ఉండదని అధికార వర్గాలు వెల్లడించినా.. పొడిగింపు వైపే ప్రభుత్వం మొగ్గు చూపించినట్లు స్పష్టమవుతోంది. ఇదిలా ఉంటే.. గత ఏడాది డిసెంబర్ 27వ తేదీ నుంచి పెండింగ్ చలాన్లను రాయితీతో చెల్లించేందుకు అవకాశమిచ్చారు. తొలుత పదిహేను రోజులపాటు అవకాశమిచ్చిన పోలీసులు ఆ తర్వాత జనవరి 10 నుంచి ఈ నెలాఖరు వరకు పొడిగించారు. .. తద్వారా పెండింగ్ చలాన్ల రాయితీ చెల్లింపులకు నెల రోజులకు పైగా సమయం దొరికింది. ఇక.. తెలంగాణ వ్యాప్తంగా 3.59 కోట్ల పెండింగ్ చలాన్లకు గాను ఇప్పటి వరకు 1,52,47,864 చలాన్లు చెల్లించారు. వీటి ద్వారా రూ.135 కోట్ల ఆదాయం వచ్చింది.

## ఏసీబీ కస్టడీకి శివబాలకృష్ణ.. అక్రమ అనుమతులు, బినామీ ఆస్తులపై ఆరా



**హైదరాబాద్:** హెచ్ఎమ్‌డీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణను ఏపీసీ కస్టడీలోకి తీసుకుంది. చంచల్‌గూడ జైలులో రిమాండ్‌గా ఉన్న ఆయన్ను.. నేటి నుంచి 8 రోజుల వరకు కస్టడీలోకి తీసుకొని విచారించనుంది. కాగా ఆదాయానికి మంచిన ఆస్తుల కేసులో శివబాలకృష్ణ అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఎనిమిది రోజుల కస్టడీకి నాంపల్లి ఏసీబీ కోర్టు అనుమతించింది. దీంతో బాలకృష్ణను మరింత లోతుగా ప్రశ్నించనున్నారు ఏసీబీ అధికారులు. బాలకృష్ణ హయాంలో జరిగిన అవినీతిని బయటకు తీయనున్నారు. అక్రమ అనుమతులు, బినామీ ఆస్తులపై ఆరా తీయనున్నారు. హెచ్ఎండీఏ, రేరా, మెట్రోలో జరిగిన అక్రమాలకు సంబంధించిన కేసులో అవినితి నిరోధక శాఖ(ఏసీబీ) విచారణ ఎదుర్కొంటున్న శివబాల కృష్ణపై హైదరాబాద్ మెట్రో పాలిటన్ అథారిటీవేటు వేసింది. శివ బాలకృష్ణను సస్పెండ్ చేస్తూ మంగళవారం హెచ్ఎండీఏ కమిషనర్ దాన కిషోర్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఇక పుప్పాలగూడ 447సర్వే నంబర్‌లో అనుమతులపై సూర్య ప్రకాష్ అనే వ్యక్తి ఏసీబీకి ఫిర్యాదు చేయడంతో బాలకృష్ణ బాగోతం వెలుగులోకి వచ్చింది. ఇప్పటికే రూ.100 కోట్ల విలువైన బాలకృష్ణ అక్రమ ఆస్తులను గుర్తించారు.

## ఆ నోటీసులు నాకు కాదు..
# కోమటిరెడ్డికి పంపండి..

తనపై పరువు నష్టం దావా వేస్తానని కాంగ్రెస్ తెలంగాణ మాజీ ఇన్‌ఛార్జి మాణిక్యం చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కౌంటర్ వేశారు. నోటీసులు ఎవరికి పంపాలో తెలియక మాణిక్కం ఠాకూర్ అయోమయంలో ఉన్నారని.. ఈ గందరగోళంతోనే నోటీసులను తప్పుడు అడ్రస్‌కు పంపించినట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. టీపీసీసీ చీఫ్ పదవి కోసం రేవంత్ రెడ్డి నుంచి ముడుపులు తీసుకున్నారని చేసిన ఆరోపణలపై పరువు నష్టం దావా వేశానని.. దీనిపై వారం రోజుల్లోనే సమాధానం ఇవ్వాలని మాణిక్కం ఠాగూర్ ట్విట్టర్ వేదికగా తెలిపారు. ఈ మేరకు కేటీఆర్‌కు పంపిన పరువు నష్టం దావా డాక్యుమెంట్‌ను షేర్ చేశారు. దీనిపై స్పందించిన కేటీఆర్.. పీసీసీ ప్రెసిడెంట్ పదవి కోసం రేవంత్ రెడ్డి 50 కోట్లు లంచం ఇచ్చారని మీ పార్టీ నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డినే ఆరోపించారని మాణిక్కం ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లారు. తాను కేవలం కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై మీడియాలో వచ్చిన వార్తలనే ప్రస్తావించానని తెలిపారు. ఈ ఆరోపణలను కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇప్పటికీ వెనక్కి తీసుకోలేదని.. అలాగని వివరణ కూడా ఇవ్వలేదని అన్నారు. అందుకే పరువు నష్టం దావా నోటీసులను సరైన అడ్రస్‌కు పంపించాలని సూచించారు. తన అడ్రస్‌కు కాకుండా తెలంగాణ సెక్రటేరియట్‌లో కూర్చున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డికి పంపించాలని అన్నారు.

# ముద్రగడ దారెటు



**కాకినాడ :** కాపు ఉద్యమ నేతగా మూడు దశాబ్దాలకు పైబడి ఉద్యమ బాటలో ఉన్న నేత మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఇప్పుడు ఆయన రాష్ట్ర రాజకీయాలవైపు చూస్తున్నారా అంటే ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలను పరిశీలిస్తే అవునే వినిపిస్తోంది.. ఆయన పోటీచేసేందుకు ముందుకు రాకపోయినా ఆయన కుమారుడు గిరిరావు ఈసారి ప్రత్యక్ష ఎన్నికల బరిలో దిగుతారన్న ప్రచారం జరుగుతోంది. దీనికి తోడు పలు పార్టీ నాయకులు ఇప్పటికే ముద్రగడను ఆయన ఇంటి వద్ద నేరుగా వెళ్లి కలవడం, ఆయన కుమారుడు కూడా నాన్న ఆదేశిస్తే పోటీకు సిద్ధం అంటూ ప్రకటించడం బట్టి చూస్తే ముద్రగడ కుటుంబం మరోసారి ఎన్నికల బరిలో ఉండడం ఖాయం అన్నది స్పష్ట మవుతోంది. ముద్రగడ తన సామాజిక వర్గ అభ్యున్నతి కోసం పోరాటం చేస్తున్నారో.. అదే సామాజికవర్గంలో మెజార్టీ వర్గం ముద్రగడ ప్రత్యక్షరాజకీయాల్లోకి రావడం కంటే కుల ఉద్యమనేతగానే చూడాలనుకుంటున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన కృషి వల్లే ప్రస్తుతం కాపులకు చాలా వరకు ప్రయోజనం చేకూరుతోందని, ఇదే కొనసాగించడం ద్వారా కాపులకు మరింత మేలు జరిగే అవకాశం ఉంటుందని చర్చ జరుగుతోంది. అదే ఏదైనా పార్టీ తరపున ఆయన ఎన్నికల బరిలో దిగితే ఉద్యమంపై పట్టు కోల్పోవడం జరుగుతుందని, దీనివల్ల కాపు హక్కులు సాధనకు ఇబ్బందులు తలెత్తుతాయని అభిప్రాయపడుతున్నారు..కాపు రిజర్వేషన్లు ఉద్యమ సమయంలో, ముద్రగడ పద్మనాభం చేపట్టిన అన్ని కార్యక్రమాల్లోను ఆయన వెన్నంటి ఉండే పలువురు కాపు ఉద్యమ నాయకులు ఇప్పటికీ ముద్రగడ వెంటే నడుస్తున్నారు. వారిలో కొంత మంది పలు పార్టీల్లో కూడా ఉన్నారు. ఇందులో మెజార్టీ వర్గం అయితే ముద్రగడ ఏదైనా పార్టీలో చేరే కంటే స్వతంత్రంగా ఉంటూ పార్టీ ముద్రను మీద పడనీయకుండా కాపు ఉద్యమం కోసం పాటుపడితే అనుకున్న లక్ష్యం తప్పకుండా సాధించగలరని ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు. అవసరమైతే తాము కూడా పార్టీలను వీడి ముద్రగడ వెంట పూర్తిస్థాయిలో ఉండేందుకు సిద్ధం అంటున్నారట..ముద్రగడ పద్మనాభం వైసీపీకి అనుకూల ధోరణిలో కనిపించారు. ఉభయగోదావరి జిల్లాల ఇంచార్జి, ఎంపీ మిథున్ రెడ్డి స్వయంగా ముద్రగడను కలిసి పలు విషయాలు చర్చించారు. ఆతరువాత వైసీపీ దూతగా ఎమ్మెల్సీ తోట త్రీమూర్తులు కూడా పలు సార్లు ముద్రగడ గడప తొక్కి పార్టీలోకి రావాలని ఆహ్వానం కూడా పలికారు... అయితే ఈవిషయంలో ఇప్పటికీ ఎటువంటి ప్రకటన వెలువడలేదు.. చంద్రబాబు నాయుడును బహిరంగ లేఖల ద్వారా విమర్శించడం, ఆతరువాత వారాహి సందర్భంగా జనసేన అధినేత పవన్ కల్యాన్ చేసిన వ్యాఖ్యలకు బదులిస్తూ బహిరంగ లేఖలో పవన్ కల్యాణ్‌ను కూడా ముద్రగడ పరోక్షంగా విమర్శించిన నేపథ్యం ఉంది. ఈ క్రమంలోనే ముద్రగడ తప్పకుండా వైసీపీలో చేరుతారన్న ప్రచారం జరిగింది. అయితే అనూహ్యంగా జనసేన పార్టీ కాపు ముఖ్య నేతలు బలిశెట్టి శ్రీనివాసరావు, కందుల దుర్గేష్ తదితరులు ముద్రగడ ను ఆయన ఇంటికే వెళ్లి కలుసుకుని చర్చలు జరపడం, ఆ తరువాత ముద్రగడను కలుసుకునేందుకు నేరుగా పవన్ కల్యాణ్ కిర్లంపూడి ముద్రగడ ఇంటికి వస్తున్నారని ప్రకటన కూడా చేశారు. అయితే దాదాపు నెలరోజులు గడుస్తున్నా నేటికీ అది కార్యరూపం దాల్చలేదు. ఈలోపు టీడీపీ జగ్గంపేట ఇంచార్జ్ జ్యోతుల నేహ్రూ, ఇతర ముఖ్యనేతలు కూడా ముద్రగడ ను కలుసుకోవడం మరో చర్చకు దారితీసింది.. ఏది ఏమైనా ముద్రగడ రాజకీయంగా తన మార్గాన్ని ఎటూ తేల్చుకోలేకపోతున్నారన్న చర్చ జరుగుతుండగా కాపు ఉద్యమ నేతల్లో ముఖ్యులు చాలా మంది ఆయన కాపు ఉద్యమ రథసారథిగానే ఉండాలని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు



-మొదటి పేజీ తరువాయి

ఉద్యోగాలను కూడా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. స్టాఫ్ నర్సుల నియామకం చాలా రోజులుగా పెండింగ్‌లో ఉందని... వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పరిస్థితిని సమీక్షించి నియామకాలు త్వరగా జరిగేలా చూశారన్నారు. ఉద్యోగ నియామకం వేళ మీ సంతోషంలో భాగస్వాములం కావాలనుకున్నామన్నారు. విద్యార్థుల త్యాగాల మీద తెలంగాణ ఏర్పడిందని... గడిచిన పదేళ్లలో రాష్ట్ర యువత ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వా కుటుంబ ప్రయోజనాలు ఆలోచించిందని ఆరోపించారు. తెలంగాణ కోసం పోరాడిన యువతపై కేసులు పెట్టి వేధించిందని ఆరోపించారు. కూతురును నిజామాబాద్ నుంచి ఓడిస్తే ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని గుర్తు చేశారు. కానీ తెలంగాణ కోసం పోరాడిన వారి ఉద్యోగాల గురించి మాత్రం ఆలోచించలేదన్నారు. నర్సింగ్ ఆఫీసర్లకు కనీస వేతనం రూ.36,750తోపాటు ఇతర అలవెన్సులు కూడా ఉంటాయి. ఈ కార్యక్రమంలో శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, హర్కర వేణుగోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## టార్గెట్ లోక్‌సభ ఎన్నికలు

-మొదటి పేజీ తరువాయి




బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీకి జాబితా పంపినట్లు సమాచారం. మేజార్టీ స్థానాలను వచ్చే వారం ప్రకటించే అవకాశం ఉంది. తొలిజాబితాలో ఎనిమిది నుంచి 10 స్థానాల అభ్యర్థులను ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల షెడ్యూల్ కంటే ఇరువై రోజుల ముందే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని కాషాయ పార్టీ యోచిస్తోంది. సికింద్రాబాద్, కరీంనగర్, నిజామాబాద్ పార్లమెంట్ స్థానాల్లో సిట్టింగ్‌లకే అవకాశం ఇచ్చేందుకు పార్టీ మొగ్గు చూపుతోంది. కిషన్ రెడ్డి, బం?డి సంజయ్, ధర్మపురి అర్వింద్‌లను తిరిగి ఎంపీలుగా పోటీలో నిలపాలని నిర్ణయించింది. ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాల్లో ఇతర పార్టీల నుంచి బలమైన నేతలను తీసుకోవాలని బీజేపీ యోచిస్తోంది. ఇక ఆదిలాబాద్‌లో కొత్త అభ్యర్థి కోసం అన్వేషణ ప్రారంభించింది. మహబూబ్ నగర్, చేవెళ్ల, భువనగిరి, మెదక్ పార్లమెంట్ అభ్యర్థుల పేర్లు తొలి జాబితాలోనే ప్రకటించే అవకాశం ఉంది.

## నంది అవార్డులు ఇక గద్దర్ అవార్డులు!.. ప్రకటన చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ :** కళాకారులకు ఇచ్చే నంది అవార్డుల విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నంది అవార్డులను గద్దర్ అవార్డులుగా మారుస్తూ ప్రదానం చేయనున్నట్లు ప్రకటించనుంది. ఇక నుంచి కవులు కళాకారులకు నంది అవార్డు లు కాదు గద్దర్ అవార్డు లు ఇస్తాం అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్వయంగా తెలియజేశారు. బుధవారం(జనవరి 31) గద్దర్ జయంతి సందర్భంగా రవీంద్రభారతిలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఈ ప్రకటన చేశారు. ఇకపై గద్దరన్న పేరిట అవార్డులు ఇస్తాం. అర్హులైన కవులు, కళాకారులు, సినీ ప్రముఖులకు ఈ అవార్డులు ఇస్తాం. వచ్చే ఏడాది గద్దరన్న జయంతి నుంచి ఈ అవార్డుల ప్రదానం ఉంటుంది అని ప్రకటించారాయన. ప్రజాగాయకుడు గద్దర్ (%+ఖుఎుఝుతీ%) జయంతి వేడుకలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ వేదిక నుంచి ట్యాంక్‌బండ్‌పై గద్దర్ విగ్రహ ఏర్పాటునకు కృషి చేస్తామని రేవంత్ ప్రకటించారు.

## మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి



**వాస్తవ నేస్తం,వైరా:** తెలంగాణా ఉద్యమ కారుల జేఏసీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో అర్బన్, రూరల్, ట్రాఫిక్, మహిళా పోలీస్ స్టేషన్లను యేర్పాటుచేయాలని పోలీస్ సిబ్బందిని కొరత లేకుండా భర్తీ చేయాలని, ట్రాఫిక్ ను కంట్రోల్ చేయాలని, పెరుగుతున్న నగరానికి అనుగుణంగా పోలీసు సేవలు విస్తృతం విశృతం చేయాలని కోరుతూ వైరా ఏసీపీ కి మెమొరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉద్యమ జేఏసీ నాయకులు పూర్ణ కంటి రామా రావు, ఓర్సు శ్రీనివాసరావు, కంకనాల అర్జునరావు, సంపసాల వరదరాజు, యలదండి బాబు, నల్లగట్ల బాబు, బుక్యా వెంకన్న, ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**వాస్తవ నేస్తం,కూకట్‌పల్లి:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రంగారెడ్డి జిల్లా బ్రాంచ్ వారు124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని తారకరామ్ నగర్ లో బుధవారం ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరానికి ముఖ్యఅతిధిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై వైద్య శిబిరాన్ని సందర్శించి స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బి.పి, షుగర్ వంటి అన్ని జనరల్ పరీక్షలు ఉచితంగా నిరవహిస్తు, ఉచితంగా మందులు కూడా అందిస్తున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య నిపుణులు అందిస్తున్న సలహాలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో సమ్మద్, జగదీష్, ఖాజా, పోశెట్టిగౌడ్, కటికరవి, రమేష్ సాగర్, సంపత్, రెడ్ క్రాస్ సొసైటీ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాలా పనులను వేగంగా పూర్తి చేయాలి: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**వాస్తవ నేస్తం,కూకట్‌పల్లి:** కూకట్పల్లి రంగదాముని చెరువు నుండి ప్రవహించే వర్షపు నీరు, డ్రైనేజీ నీరు స్వాన్ లేక్ మీదుగా కూకట్పల్లి నాలాలో కలిసే మార్గంలో నాలా సరిగా లేకపోవడం వలన భారీ వర్షాలు కురిసిన సమయంలో గత రెండు సంవత్సరాలుగా స్వాన్ లేక్ అపార్ట్మెంట్లోని వర్షం నీరు చేరి దాదాపు 200 కార్ల వరకు మునిగిపోయాయి. అదేవిధంగా ఈ నాల నుండి వచ్చే వర్షపు నీరు వలన కూకట్పల్లి డిపో వద్ద నీరు నిలిచిపోవడంతో బస్సుల రాకపోకలకు ఇబ్బందులు కలిగే విషయం గత రెండు సంవత్సరాలుగా చూస్తూనే ఉన్నామన్నారు. రంగదాముని చెరువు నుండి కూకట్పల్లి డిపో వరకు ఇరిగేషన్ అధికారులు, ఎమ్మార్వో , జిహెచ్ఎంసి అధికారులు సమన్వయం చేసుకొని మార్కింగ్ ఏర్పాటు చేసి వీలైనంత త్వరగా పనులు ప్రారంభించి రాబోయే వర్షాకాలంలో నాలా పనులను పూర్తిచేయాలని నేడు అధికారులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో స్వామి, టౌన్ ప్లానింగ్ సిపి ఉమాదేవి, ఏసిపి మల్లీశ్వర్, ఇరిగేషన్ ఈఈ నారాయణ, మాజీ కార్పొరేటర్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురావాలి



**వాస్తవ నేస్తం,కూకట్‌పల్లి:** నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్, ఐడిపిఎల్ ఇందిరానగర్ బస్తీ కమ్యూనిటీ హాల్లో జరిగిన బస్తి సమస్యలపై సమావేశానికి నేడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి బండి రమేష్, గొట్టిముక్కుల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్తీ వాసుల సమస్యలు విని అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని డివిజన్లో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావలని ప్రభుత్వంతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. పరిష్కారం దిశగా, సంబంధిత అధికారులకు తెలిచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిరెడ్డి, పుష్ప రెడ్డి, మోహన్ రెడ్డి, లక్ష్మణ్, డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, ఆకుల నరేందర్, మేకల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ఒక వస్తువు కాదు.. ప్రాణాన్ని కాపాడే రక్షణ ఆయుధం





**వాస్తవ నేస్తం,నిర్మల్:** హెల్మెట్ ఒక వస్తువు కాదు ప్రాణాన్ని కాపాడే రక్షణ ఆయుధం అని ఎస్పీ జానకి షర్మిల అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా బుధవారం జిల్లాలోని అక్కాపూర్ గ్రామంలో నిర్వహించిన అవగాహన సమావేశానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా జెండా ఊపి ర్యాలీ ప్రారంభించి, ర్యాలీలో పాల్గొని అనంతరం పాఠశాల విద్యార్థులచే హెల్మెట్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి మోటార్ సైకిల్ వాహనదారుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకుండా చాలామంది మోటార్ సైకిల్ వాహనదారులు తరచుగా మరణించడం జరుగుతుం దన్నారు. ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ వెంబడి ఉంచుకోవాలని, త్రిబుల్ రైడింగ్ రాష్ డ్రైవింగ్ చేయవద్దని అన్నారు. మోటార్ సైకిల్ వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ బరువుగా కాకుండా బాధ్యతగా భావించాలని, హెల్మెట్ మా శాసనం కాదు మీ సంక్షేమం హెల్మెట్ వస్తువే కాదు ప్రాణాన్ని కాపాడే ఆయుధం అని అన్నారు. వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ స్పష్టంగా ధరించాలని అన్నారు. ఈ సందర్భంగా అక్కాపూర్ గ్రామంలోని యువతకు లైన్స్ క్లబ్ యాజమాన్యం సమకూర్చిన హెల్మెట్లను ఎస్పీ చేతుల మీదుగా అందజేసినారు. సీసీ కెమెరాలు ప్రారంభించారు. అసాంఘిక కార్యకలాపాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాల ఉపయోగపడతాయి తెలిపారు. ఒక్కో సీ.సీ కెమెరా 100 మంది సిబ్బంది నేత్రాలతో సమానం అని, సీసీ కెమెరాలు నిరంతరం నిఘాలో ఉండి 100 మంది సిబ్బంది చేసే పని ఒక్క సీసీ కెమెరా చేయగలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ డిఎస్పీ గంగారెడ్డి, ఎంవీఐ అజయ్ కుమార్ రెడ్డి, గ్రామీణ సిఐ శ్రీనివాస్, ఎస్సై చంద్రభూషణ్, లయన్స్ క్లబ్ అధికారులు, గ్రామ సర్పంచ్, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టులందరూ సంఘటితం కావాలి

### వాయిస్ ఆఫ్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు సందేశ్ భారద్వాజ్




**వాస్తవ నేస్తం,నిజామాబాద్:** జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ కన్వెన్షన్ హాల్ లో వాయిస్ ఆఫ్ మీడియా నేషనల్, ఇంటర్నేషనల్ యూనియన్ నిజామాబాద్, నిర్మల్ నూతన కమిటీని ఎన్నోకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగ వాయిస్ ఆఫ్ మీడియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, నేషనల్ కోర్ కమిటీ సభ్యులు సందేశ్ భరద్వాజ్ హాజరైరు. కమిటీ ఎన్నికలలో వాయిస్ ఆఫ్ మీడియా నిజామాబాద్ అధ్యక్షులుగా అనీల్ గయేక్వార్డ్, ఉపాధ్యక్షులు నదీమ్ అహ్మద్ ఉర్దూ వింగ్ ప్రెసిడెంట్ గా సోహెల్ ఖాన్ ఎన్నికయ్యారు. నిర్మల్ జిల్లా అధ్యక్షులుగా అహద్ సాహిల్, జనరల్ సెక్రటరీ అక్మల్ ఖాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అహ్మద్ ఇంతియాజ్ అలీ ఎన్నికయ్యారు. అనంతరం సందేశ్ భరద్వాజ్ మాట్లాడు తూ.. వాయిస్ ఆఫ్ మీడియా సంస్థ జాతీయస్థాయిలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తుందని ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో కూడా 19 దేశాలలో ఈ సంస్థ కార్యకలాపాలు మొదలయ్యాయని చెప్పారు. దేశంలోని ఏ రాష్ట్రమైనా, ఏ ప్రాంతమైన వివిధ భాషల్లో వివిధ మీడియాలో ప్రెస్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా రేడియో యూట్యూబ్ ఛానల్ లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యల కోరకు వాయిస్ ఆఫ్ మీడియా సంస్థ సమస్యల పరిష్కారం కొరకు పని చేస్తుందని అన్నారు. గతం లో కూడ జర్నలిస్టుల సమస్యల కోసం పోరాడుతున్న సంఘాలకు సహకారం అందిస్తుందని అన్నారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన పిల్లల చదువుకి ఇళ్ల స్థలాలు ఇండ్ల కోసం లైఫ్ ఇన్సూరెన్స్, అన్ని రకాల నిపుణులకు కార్పొరేట్ హాస్పిటల్ లలో ఉచిత వైద్యం అందించడానికి పింఛను సదుపాయం అందే విధంగా పోరాటం కొనసాగిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వాయిస్ ఆఫ్ మీడియా తెలంగాణ ఉర్దూ వింగ్ అధ్యక్షులు అయ్యూబ్ ఖాన్, తెలంగాణ జనరల్ సెక్రెటరీ రషీద్ ఆలం హాఫీజి, తెలంగాణ ఉపాధ్యక్షులు ముహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ముహమ్మద్ మోసిన్, ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజాంబాద్ కోఆర్డినేటర్ ఫహీం అహ్మద్ ఖాన్, ముహమ్మద్ షఫీ, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**వాస్తవ నేస్తం,కుత్బుల్లాపూర్:** జాతీయ రహదారి 44 – రాష్ట్ర రహదారి 6 లను కలుపుతూ కొంపల్లి చౌరస్తా నుంచి బహదూర్ పల్లి వరకు చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులను నేడు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ నిత్యం వేలాది మంది ప్రయాణించే ఈ రోడ్డు మార్గ విస్తరణ పనులు పూర్తయితే వాహనదారులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే హైదరాబాద్ నగరంతోపాటు శివారు మున్సిపాలిటీలలో మౌలిక వసతులను కల్పించడం ద్వారా అన్ని కాలనీలు, బస్తీలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డ్ గ్రహీత కి సన్మానం



**వాస్తవ నేస్తం,ఇచ్చోడ(బోథ్):** విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి గణతంత్ర దినోత్సవం రోజున జిల్లా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రెవెన్యూ శాఖలో ఉత్తమ ఉద్యోగి అవార్డ్ అందుకున్న సునీత ను మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ అధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సుభాష్ చంద్ర మాట్లాడుతూ.. ఉత్తమ ప్రతిభ ఉన్నవారికి గుర్తించి సన్మానం చేయడం గొప్ప విషయమని మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ మల్లేష్, డీటీ సూరజ్, వెంకట్ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ లు శ్యామ్, రమేష్, ప్రవీణ్, నవీన్, రాజు సొసైటీ సభ్యులు రాజేష్, రాజశేఖర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగిల్ పైసా కూడా తీసుకోని సానియా

**హైదరాబాద్ :** భారత టెన్నిస్ స్టార్ సానియా మిర్జా, పాక్ క్రికెటర్ షోయబ్ మాలిక్ విడాకుల గురించి గత ఏడాదిన్నరగా వార్తలు చక్కర్లు కొడుతూనే ఉన్నాయి. ఆ వార్తలను నిజం చేస్తూ ఇద్దరూ విడిపోయారు. షోయబ్ మాలిక్ మళ్లీ పెళ్లి కూడా చేసుకున్నాడు. షోయబ్ పాకిస్థాన్ నటి సనా జావేద్‌ను వివాహం చేసుకున్నాడు. షోయబ్ స్వయంగా ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్‌లో ఫోటోలు పోస్ట్ చేసి రెండో పెళ్లి గురించి సమాచారం ఇచ్చాడు. షోయబ్ రెండో పెళ్లికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడం నెటిజన్స్ రకరకాల కామెంట్స్ చేశారు.సానియా మిర్జా షోయబ్ మాలిక్‌ను వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు, ఆమె చాలా విమర్శలను

# సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి - మంత్రి అనసూయ సీతక్క

**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలనీ పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. బుధవారం ఇంద్రవెల్లి, కేస్లాపూర్ లలో సిఎం పర్యటన ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ఫిబ్రవరి 2 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంద్రవెల్లి, కేస్లాపూర్ పర్యటన నేపథ్యంలో అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను చేపట్టాలని ఆదేశించారు. నాగోబా దేవాయంలో ప్రత్యేక పూజలు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, స్టాల్ సందర్శన, అలాగే దర్బార్ హాల్ లో అధికారులతో నిర్వహించున్న సమావేశం సిఎం పాల్గొంటారని తెలిపారు. అనంతరం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అమరుల స్తూపం వద్ద స్మృతి వనం ఏర్పాటు, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లను సమర్థవంతంగా చేపట్టాలని ఆమె ఆదేశించారు. అనంతరం ఇంద్రవెల్లి అమరుల స్తూపం వద్ద మంత్రి, ఎమ్మెల్యే, అధికారులు నివాళులు అర్పించారు. అంతకుముందు నాగోబా దర్శనం, హెలి ప్యాడ్, దర్బార్ హాల్, ఇంద్రవెల్లి స్తూపం వద్ద చేపడుతున్న ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే, పిఓ లతో కలిసి మంత్రి పరిశీలించి అధికారులకు



పలు సూచనలు చేసారు. ఈ పర్యటనలో జిల్లా ఎస్పీ గౌస్ అలాం, ఇంచార్జి పిఓ ఖుష్బూ గుప్త, శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మోహతో, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ శాఖల



అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ ప్రోగ్రాం ఇన్ క్లైమేట్ చేంజ్ అండ్ వుమెన్ హెల్త్ కార్యక్రమానికి డాక్టర్ శ్రీధర్ మెటపల్లి వార్



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** న్యూఢిల్లీలో నిర్వహించే ఇండియన్ హబీబ్ సెంటర్లో నేషనల్ ప్రోగ్రాం ఇన్ క్లైమేట్ చేంజ్ అండ్ వుమెన్ హెల్త్ కార్యక్రమానికి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన జిల్లా మలేరియా నివారణ అధికారి జిల్లా నోడల్ అధికారి ఎన్పిసిసిహెచ్చెచ్, డాక్టర్ శ్రీధర్ మెట్టిపల్లి వార్ హాజరయ్యారు. జనవరి 31 నుండి ఫిబ్రవరి 2 వరకు వాతావరణ మార్పు, మానవ ఆరోగ్యం పై జాతీయస్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అంతే కాకుండా వాతావరణ మార్పు మానవ ఆరోగ్యం పై జాతీయ స్థాయి సామర్థ్యం నిర్మాణ వర్క్షాప్కు హాజరు కావడం ఎంతో సంతోషకరంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

## బిచ్కుంద సీఐగా బాధ్యతలు స్వీకరించిన జగడం నరేష్




**వాస్తవ నేస్తం,జుక్కల్:** నియోజకవర్గం లోని బిచ్కుంద సర్కిల్ ఇన్స్పెక్టర్ గా జగడం నరేష్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఈయన సిద్దిపేటలో టాస్క్ ఫోర్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించి బదిలీపై బిచ్కుంద కు వచ్చారు. బిచ్కుందలు సీఐగా విధులు నిర్వహించిన కృష్ణ తూప్రాన్ కు బదిలీ అయ్యారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించిది లేదని సీఐ జగడం నరేష్ అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: ఎస్సై మురళి



**వాస్తవ నేస్తం,జుక్కల్:** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని బిచ్కుంద ఎస్సై మురళి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన వాహన తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులకు, నంబర్ ప్లేట్స్ లేని వాహనాలకు జరిమానా విధించారు. వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, వాహనం యొక్క అన్ని పత్రాలు కలిగి ఉండాలని ఎస్సై అన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## రెబ్బవరంలో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం



**వాస్తవ నేస్తం,వైరా:** మండలంలోని రెబ్బవరం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం ను బుధవారం గ్రామ సర్పంచ్ సాదం రామారావు మరియు పాలకమండలి సభ్యులు తో కలిసి ప్రారంభించారు. నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ భవనం సర్పంచుల సర్పంచ్ పాలకవర్గం పదవీకాలం చివరి రోజున ప్రారంభోత్సవం చేశారు.అనంతరం సర్పంచ్ రామారావు దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో లాప్టాప్ వితరణ




**వాస్తవ నేస్తం,వైరా:** గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉండ్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో బిటెక్ చదువుతున్న వైరా కు చెందిన పానుగంటి శశీ కిరణ్ కు 6 వార్డ్ కౌన్సిలర్ లయన్ లగడపాటి లక్ష్మీరాజ్యం ప్రభాకరరావు, లయన్స్ విద్య ట్రస్ట్ ఆర్థిక సహాయం తో లాప్టాప్ అందించారు. ఈ కార్యక్రమం లో లయన్స్ విద్య ట్రస్ట్ చైర్మన్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతో మంది పేద విద్యార్థులకు లాప్టాప్ అందజేయటం జరిగింది ఈ సందర్భంగా దాతలు అయిన లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఉండ్రు శ్యామ్ బాబు, లగడపాటి ప్రభాకరరావు, గంగవరపు కిషన్, జాల పుల్లారావు, జల మహాలక్ష్మి, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగ సమస్యలు పరిష్కారాన్ని కృషి చేస్తా

**– ఎమ్మెల్యే రాందాస్ నాయక్**



**వాస్తవ నేస్తం,వైరా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండలం శాఖ వారు ఏర్పాటు చేసిన పెన్షనర్స్ డేలో వైరా ఎమ్మెల్యేమాలోత్ రాందాస్ నాయక్ దత్తసాయి కళ్యాణ మంటపంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం వారు పెన్షనర్స్ డే సందర్భంగా వారికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర విశ్రాంతి ఉద్యోగుల సంఘం వైరా మండలం శాఖ వారు నిర్వహించిన పెన్షనర్స్ డే కార్యక్రమానికి హాజరై విశ్రాంతి ఉద్యోగులకు సన్మానం చెయ్యడం నాకు సంతోషాన్ని కలిగించిందని విశ్రాంతి ఉద్యోగుల సమస్యలు ఏమైనా వుంటే వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారదిశగా చేస్తానని అన్నారు. పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. ఎంతోమందిని విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు వారు విశ్రాంతి దినములలో వారికి పెన్షనర్స్ డే సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించి దాంట్లో నన్ను ఆహ్వానిచడం చాలా సంతోషాన్ని కలిగించిందని అన్నారు ఈ కార్యక్రమంలో వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు నంబూరి కనకదుర్గ, సొసైటీ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాలిటీ ఛైర్మన్ సూతకని జైపాలు పాలేటి నరసింహారావువైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్ పొదిల హరినాథ్, కట్ల రంగారావు, పనితి శ్రీను, పల్లపు కొండలు, బోళ్ళ గంగారావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ రాము, బీసీ సెల్ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బిడికే రత్నం, మిట్టపల్లి నాగేశ్వరరావు, కట్ల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో మతసామరస్యాన్ని కాపాడుదాం

## మతోన్మదులకు వ్యతరేకంగా విద్యార్థులు, యువకులు పోరాడాలి



**వాస్తవ నేస్తం,వైరా:** ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కోట ప్రేమ్ కుమార్, డివైయఫ్ఐ జిల్లా నాయకుడు చితారు మురళి పిలుపునిచ్చారు. వైరా నియోజకవర్గ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ, డివైయఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థలలో రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ దేశంలో మత సామరస్యాన్ని కాపాడాలని, మతోన్మదులకు వ్యతరేకంగా విద్యార్థులు, యువకులు పోరాడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కోట ప్రేమ్ కుమార్, డివైయఫ్ఐ జిల్లా నాయకుడు చితారు మురళి పిలుపు ఇచ్చారు. సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి యావత్ భారత జాతికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు అందించిన గొప్ప నాయకుడు మహాత్మా గాంధీ అని వారు అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక వైరా నియోజకవర్గ కేంద్రంలోని ఠాగూర్, మధు జూనియర్ కళాశాలలో, ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్, మేరీ ఇమాక్యులేట్ స్కూలులో ఎస్ఎఫ్ఐ, డివైయఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా మహాత్మా గాంధీ వర్ధంతి నిర్వహించామని, కొన్ని మతోన్మాద శక్తులు రాజ్యాంగ పీఠికను కాలరాయడానికి ప్రయత్నిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్వతంత్ర ఉద్యమంలో పాల్గొనని వారు రాజ్యాంగ హక్కులను కాలరాయడానికి ప్రయత్నిస్తూ మతోన్మాద శక్తులను రెచ్చగొట్టి మత విద్వేషాలను రెచ్చగొడుతున్న వారిని దేశంలో యువత ముక్తకంఠంతో ఖండించాలని పిలుపు నిచ్చారు. స్వాతంత్రం వచ్చిన రోజు దేశంలో ప్రతి పౌరునికి స్వేచ్ఛ, సమానత్వం వచ్చిందని అన్నారు. స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న అమరుల స్పూర్తితో మత సామరస్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి యువతపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు విక్రంత్, వెంకటేష్, సాయి ఫణీంద్ర, రాహుల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు వెంటనే

# రైతుల అకౌంట్లో జమ చేయాలి

### తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన తహసీల్దార్‌కు వినతి






**వాస్తవ నేస్తం,వైరా:** వానాకాలం సీజన్లో రైతులు పండించిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసి 50 రోజులు దాటిన నేటికీ రైతుల ఎకౌంటుకు డబ్బులు జమ చేయలేదని వెంటనే ధాన్యం డబ్బులు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో గండగలపాడు రైతులు వైరా తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ వర్షాకాలం వ్యవసాయ సీజన్ లో రైతులు పండించిన దాన్యం ప్రభుత్వం కొను గోలు చేసి 50 రోజులైనా డబ్బులు చెల్లించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కౌలు చెల్లించేందుకు వరి కోత యంత్రాలకు చెల్లించే డబ్బులు లేక మరోవైపు పెట్టుబడులకు తెచ్చిన అప్పులు, వడ్డీలు రైతులకు భారమై ఇబ్బందులకు గురవుతున్న ప్రభుత్వం డబ్బులు సకాలంలో చెల్లించటం లేదని అన్నారు, కొన్ని కుటుంబాలు నిత్యావసర సరుకులు, పిల్లలు స్కూల్ ఫీజు కూడా బాధ పడుతున్నారు అని వైరా మండలంలో సుమారు 18 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయి ఉందని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సకాలంలో స్పందించకపోతే మండలంలో రైతుల సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. తహశీల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా అధికారులు దృష్టి కి వెంటనే తీసుకువెళ్ళి ధాన్యం డబ్బులు రైతులు బ్యాంకు ఖాతాలకు జమ చేసే విధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, పైడిపల్లి సాంబశివరావు రైతులు కామినేని రవి చిత్తారు మురళి పల్లెబోయిన కృష్ణ, పుచ్చకాయల రామయ్య,పొన్నెకంటి కొండలరావు ,గోడ్ల లక్ష్మయ్య, బెజవాడ మల్లయ్య,అమరనేని వేణు, యనమద్ది రామకృష్ణ, ప్రేమ్, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్ లో పుంజాల శివశంకర్ విగ్రహ ఏర్పాటుకై భూమి పూజ





వాస్తవ నేస్తం,ముధోల్: నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో మాజీ కేంద్ర న్యాయశాఖ మంత్రి, గవర్నర్ జస్టిస్ పుంజాల శివశంకర్ మొదటి విగ్రహా ఏర్పాటుకై భూమి పూజ చేశారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అభినవ పూలే మాజీ కేంద్ర మంత్రివర్యులు గవర్నర్ జస్టిస్ పుంజల శివశంకర్ భారత దేశంలో మొట్టమొదటి విగ్రహానికి ముధోల్ లో భూమి పూజ చేయడం అభినందనీయ మన్నారు. బీసీ సంఘాలు, బహుజన సంఘాల పెద్దలు మాట్లాడుతూ పుంజల శివశంకర్ చేసిన నిస్వార్థమైన కృషి వల్లనే ఈరోజు బీసీ ఉద్యోగాలపరంగా, విద్య పరంగా అభివృద్ధి చెందడం జరిగిందని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ కోసం చేసిన కృషి వల్లనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 27 శాతం రిజర్వేషన్లు-మండల కమిషన్ నివేదిక అందించడంలో సిఫార్సు అమలు చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించడం భారతదేశంలో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్ అందించడానికి కృషి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా కోర్టులలో బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ విధానాన్ని అమలు తీసుకురావడంలో కీలకపాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో టిఎంకెఈఏ ఉద్యోగ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇటిక్యాల వెంకటకిషన్, జిల్లా అధ్యక్షులు గంగాధర్, కార్యదర్శి బారే శ్రీనివాస్ , రిసెర్చ్ స్కాలర్ లక్ష్మి నారాయణ, తాలూకా అధ్యకులు రోళ్ల రమేష్, ముధోల్ సర్పంచ్ రాజేందర్, ఉపసర్పంచ్ సంజీవ్, బిడిసి అధ్యక్షులు గుంజాల నారాయణ, సాయినాథ్ మేత్రి, పీఏసీఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, ఏఈఓ రమేష్ మేకల, కిషన్ పతంగె, సీసీ వందేమాతరం, సంగోళ్ళపోతన్న, బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న , ఇంచార్జి తటివార్ రమేష్ , భీం ఆర్మీ విశ్వంభర జోంధాలే , బారె శ్రీనివాస్, అసరొళ్ల రాజేశ్వర్ , మసనోళ్ల గంగాధర్, లవన్ భాస్కరోళ్ల, సునీల్, అంబెడ్కర్ యువజన సంఘం రాహుల్, గ్రామస్తులు, యువకులు, పెద్దలు, పాల్గొన్నారు

# అంతర్జాతీయ కరాటే పోటీలో శ్రీ వివేకానంద హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ



వాస్తవ నేస్తం,కోటగిరి: ఈనెల 28 తేదీ న రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో అంతర్జాతీయ నకయామ షోటోఖాన్ కరాటే, సెకండ్ కరాటే ఓపెన్ ఇన్విటేషన్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్ షిప్ వారి ఆధ్వర్యంలో కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో భారతదేశంలోని పలు రాష్ట్రాలతో పాటుగా వివిధ దేశాలకు చెందిన సుమారు 4 వేల మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో ముఖ్యఅతిథిగా సినీ హీరో సుమన్ పాల్గొన్నారు. కోటగిరి మండలంలోని శ్రీ వివేకానంద హైస్కూల్ కు చెందిన 20 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ పోటీలో పాల్గొని ఆయా విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి 20 మెడల్స్, పథకాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజనీ, బోధన్ కరాటే మాస్టర్స్ ఖయ్యూం, పల్లవి తెలిపారు. ఈ పోటీలో సాధించిన గోల్డ్,సిల్వర్ మెడల్స్,పథకాలను కోటగిరి ఎస్సై సందీప్ కుమార్ అలాగే పాఠశాల యాజమాన్యం, కరాటే మాస్టర్ల చేతుల మీదుగా విద్యార్థినీ,విద్యార్థులకు అందజేసి అభినందించారు. రాబోయే రోజుల్లో ఆయా క్రీడల్లో పాఠశాల విద్యార్థులు మంచి తర్ఫీదు పొంది మరెన్నో పథకాలు సాధించాలని ఎస్సై సందీప్ కుమార్ ఆకాంక్షించారు. కరాటే మాస్టర్ ఖయ్యూం ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన శ్రీ వివేకానంద హైస్కూల్ 20 మంది విద్యార్థులు అంతర్జాతీ య స్థాయి కరాటే పోటీలలో ఏలాంటి బెదురు లేకుండా పోటీలలో విజయం సాధించి విజయఢంక మోగించి పలు విభాగాలలో గోల్డెన్,సిల్వర్ మెడల్స్ తో పాటుగా ప్రశంస పత్రాలను అందుకున్నందుకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేసి వారిని అభినందించారు.

# పోరాట యోధుడు కొమురం భీమ్ - ఎమ్మెల్యే అనీల్ జాదవ్





వాస్తవ నేస్తం,భీంపూర్: జల్ జంగల్ జమీన్ అంటూ ఆదివాసుల హక్కుల కోసం పోరాడిన యోధుడు కొమురం భీమ్ అని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం భీంపూర్ మండలం అర్లి(టీ) గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న, మాజీ ఎంపీ గొడం నగేష్ లతో కలిసి గొల్లి వైభవ్ జ్ఞాపకర్థముగా నూతనంగా నిర్మించిన కొమురం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న, మాజీ ఎంపీ గొడం నగేష్ లు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నే గిరిజన ఆదివాసులు అభివృద్ధి చెందారని. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో మవా నటే మావ రాజ్యం అనే నినాదంతో ప్రతి ఆదివాసీ గిరిజన పల్లెలకు తండాలకు గ్రామ పంచాయితీలుగా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్ దే అని తెలిపారు.అనంతరం మండలంలోని పీప్పల్ కోటి పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు..ఈ కార్యక్రమంలో సర్పంచులు గొల్లి లస్మాన్న రామ బాయి.కేమ కళ్యాణి గంగయ్య,మండల కన్వీనర్ మేకల నాగయ్య,తాంసి జెడ్పీటీసీ రాజు,మార్కెట్ కమిటీ సభ్యుడు షేక్ రౌఫ్,మాజీ కన్వీనర్ సంజీవ్ రెడ్డి,నాయకులు గంగయ్య,బొంత నితిన్,షేక్ అఫ్రోజ్,కపిల్,ఉల్లస్ రావ్ పటేల్,ఆదివాసీ గ్రామ పటేల్,మహాజన్ లు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక వార్తలు

## సీఐ ను సన్మానించిన బీజేపీ నాయకులు



వాస్తవ నేస్తం,ముధోల్: పోలీస్ స్టేషన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన గుమ్మడి మల్లేష్ కు బుధవారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పాటు పడాలని వారు కోరారు. అందరి సహకారంతో శాంతి భద్రతలను కాపాడతానని సీఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మి నారాయణ, విట్టొలి సర్పంచ్ సత్య గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్,మండల అధ్యక్షులు కోరి పోతన్న,మండల ఇంచార్జ్ తాటే వార్ రమేష్,మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ దేశాయ్,మాజీ ఉప సర్పంచ్ దశరథ్, నాయకులు మోహన్ రెడ్డి,కదం సంతోష్,ధర్మపురి శ్రీనివాస్,యోగేష్, సప్పటోళ్ల పోతన్న, సాయినాథ్, రాజు,బాలు,సాయిలు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు మార్గదర్శకులుగా జ్యోతి బాపూలే దంపతులు



వాస్తవ నేస్తం,ముధోల్: దేశంలో అన్ని వర్గాలకు మార్గదర్శకులుగా మహాత్మ జ్యోతిబాపూలే దంపతులని జ్యోతిబాపూలే కమిటీ అధ్యక్షులు పోతన యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో నూతనంగా విధులు నిర్వహిస్తున్న సీఐ మల్లేష్ కు ముధోల్ మహాత్మ జ్యోతిబాపూలే కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జ్యోతిబాపూలే కమిటీ అధ్యక్షులు పోతన యాదవ్ మాట్లాడుతూ.. దేశంలో అన్ని వర్గాలకు మార్గదర్శకులు గా మహాత్మ జ్యోతిబాపూలే దంపతులు ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు అజాజ్ అహ్మద్, ఎంపీటీసీ సరళ శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి రువ్వి సాయన్న, దిగంబర్ చందు మండల కోప్షన్ సభ్యులుఖలీద్, నారాయణ వాగ్మారే తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల సేవలు అభినందనీయం



వాస్తవ నేస్తం,ముధోల్: గ్రామాల అభివృద్ధికి సర్పంచుల చేసిన సేవలు అభినందనీయమని ఈఓ పోతన్న యాదవ్ అన్నారు. సర్పంచుల పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో బుధవారం ముధోల్ గ్రామ పంచాయతీలో స్థానిక సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్, ఉప సర్పంచ్ సంజులను ఆయన శాలువా కప్పి సన్మానించారు. ముధోల్ గ్రామ అభివృద్ధికి సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యుల కృషిచేశారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ అనూష, వార్డ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ లో మహిళ ప్రసవం



వాస్తవ నేస్తం,బజార్ హత్నూర్: మండలంలోని బలన్ పూర్ గ్రామానికి చెందిన గంగాదేవి అనే మహిళకు పురిటి నొప్పులు రావడంతో 108 కి కాల్ చేశారు. గ్రామానికి చేరుకున్న 108 వాహనంలో గర్భిణీ స్త్రీని ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో గుడిహత్నూర్ సమీపంలో మహిళ మగ బిడ్డని జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్టు ఈఏంటీ సతీష్, పైలెట్ నరేందర్ తెలిపారు.

## ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎంపీటీసీ



వాస్తవ నేస్తం,బజార్హత్నూర్: మండలంలోని గంగాపూర్ గ్రామంలోని పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు ఎంపీటీసీ సొంటకే గజానంద్, సర్పంచ్ అడే శ్రీరామ్ లు బుధవారం భూమి పూజ చేశారు. ఎంపీటీసీ నిధులనుంచి రూ. 5.12 లక్షల నిధులతో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఈ నర్సింగ్, పంచాయతీ కార్యదర్శి రెడ్డి నాయక్, మధుకర్, గోవింద్, సీతారాం, గంగాపూర్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, RNI NO: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com